సకల విద్యలు నేర్చి సభ జయించగ వచ్చు
శూరుడై రణమందు పోరవచ్చు
రాజరాజై పుట్టి రాజ్యమేలగ వచ్చు
హేమ గోదానముల్ యీయవచ్చు
గగన మందున్న చుక్కలు లెక్కగొనవచ్చు
జీవరాసుల పేర్లు చెప్పవచ్చు
అష్టాంగ విద్యల నభ్యసింపగ వచ్చు
చంద్ర మండలమైన చేరవచ్చు
కాని దేహేంద్రియముల నరికట్టి
మనసు నిల్పియు నంతర్లక్షము చేసి
నిశ్చల నిస్స్వార్థ హృదయుడై నిలువగలడా!

ప్రేమ స్వరూపులైన విద్యార్థులారా! విద్యాబోధకులారా! విద్యాభిమానులారా!

ఇది నవీన నాగరిక యుగము. సాంకేతిక విజ్ఞాన శాస్త్రము విలసిల్లినట్టి కాలము. ఒకవైపున ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్, కంప్యూటర్స్‌తో ఆశ్చర్యకరమైన అభివృద్ధిని శాస్త్రజ్ఞులు నెలకొల్పుతున్నారు. అణుశక్తికి సంబంధించిన రంగమునందుగాని, అంతరిక్షమునకు సంబంధించిన రంగమునందుగాని శాస్త్రజ్ఞుడు ఆశ్చర్యకరమైన అద్భుతములను కనిపెడుతున్నాడు. ఇంతియే కాక కృత్రిమమైన గ్రహములను సృష్టించి గగన మార్గమునకు పంపుతున్నాడు. అణుశక్తి పరిశోధనలలో అనంతమైన కాలమును కర్మమును, కర్తవ్యములను, ధనమును కూడను వ్యయము చేస్తున్నాడు. కాని యీ పరిశోధనకు సంబంధించినటువంటి, పరిశోధనకు తగినటువంటి పరిశీలనయే మాత్రము కనుపించటం లేదు. ఒకరిని మించి మరొకరు అభివృద్ధిగావించవలెనని పెడమార్గము బట్టి నీతి నిజాయితీలను విస్మరించి తమ యొక్క స్వార్థము, స్వప్రయోజనముల నిమిత్తమై యనేక విధముల పాటుపడుచున్నారు. మరొకవైపున రాజకీయ, ఆర్థిక కల్లోలములు, కులమత ద్వేషముల చేత మానవుడు అనేక కలహములకు సంసిద్ధమై యున్నాడు. బంధుప్రీతి యందుగాని, అధికార వాంఛల యందుగాని యీనాటి మానవతా హృదయము మితిమీరి పోవుచున్నది. ప్రాంతీయ దురభిమానముల చేత పవిత్రమైన భారత దేశము ముక్కలు చెక్కలుగా చీల్చుకొని వస్తున్నాయి. విద్యార్థుల యొక్క కల్లోలములు మితిమీరిపోవుచున్నవి. ఈ విరుద్ధమైన యీ రెండింటి

220059102

అభివృద్ధులకు మూల కారణము ఏమిటి? ఒకవైపున విజ్ఞాన శాస్త్రము విరివిగా పెరిగిపోవుచున్నది. రెండవ వైపున నైతిక, ధార్మిక, ఆధ్యాత్మికములో మానవత్వము అతిఘోరముగా క్షీణించి పోవుచున్నది.

ఈనాడు దేశమునకు కావలసిన ప్రధానమైనది ఏమిటి? పవిత్ర హృదయులైన బాలబాలికలు కావాలి. నిస్వార్థ హృదయులు కావాలి. దేశమునకు తమ జీవితము త్యాగము చేసే వీరులు కావాలి. కాని దురదృష్ట వశాత్తు యీనాటి మానవుడు ధన, కనక, వస్తు, వాహనాదుల చేత సుఖశాంతులు అనుభవిస్తామని భావిస్తున్నాడు. భ్రమిస్తున్నాడు.. నిజముగా ధన కనక వస్తు వాహనాదులందు సుఖశాంతులు యేమాత్రము లేవు. ఒకవేళ సుఖము అనిపించినా తాత్కాలికమైన సుఖమును అందివ్వ వచ్చునేమో గాని నిజమైన సుఖము బయటి పరిస్థితియందుగాని, బయటి వస్తువుల యందుగాని కానరాదు. ఛత్రపతి శివాజీకి ధనకనక వస్తు వాహనాలకు తక్కువే యేమి లేదు. కాని అతను సమర్థ రామదాసును ఆశ్రయించటము లోపల అంతరార్థము ఏమిటి? జనకునకు ధనకనక వస్తు వాహనాదులలో యే తక్కువ లేదు. కాని అతను యాజ్ఞవల్క్యుని ఆశ్రయించటములో వున్న అంతరార్థము యేమిటి? ఇదే విధముగానే ప్రాచీన కాలమునుండి భారతదేశమందు రారాజులంతా యతిరాజులను ఆశ్రయించి వారిద్వారా శాంతిభద్రతలను అందుకోగలుగుతూ వచ్చారు. కేవలం మానవునకు ప్రధానమైన శాంతి ఆత్మజ్ఞానమునందు మాత్రమే లభించునేగాని అన్యమార్గములందు యేమాత్రము లభ్యము గాదు.

ఈనాటి మానవుని యొక్క మనస్సు నైతిక ధార్మికమునందు యింత ఘోరమంగా క్షీణించటానికి కారణము యేమిటో విద్యార్థులు గుర్తించటము అత్యవసరము. శీలరహితమైన విద్యల వల్లను, మానవత్వము లేని భౌతికమైన జ్ఞానము వల్లను, నిజాయితీ లేని వ్యాపారము వల్లను, నిజము లేని రాజకీయ తంత్రముల వల్లను ప్రపంచము అనేక విధములైన కష్టములకు గురౌతూ వచ్చింది. ఈనాటి మానవత్వములో తరిగి పోయిన దివ్యత్వాన్ని విద్యార్థులు పునరుద్ధరింప చెయ్యాలి. విద్యార్థుల యందు జాతీయతా భావము అభివృద్ధి గావించాలి. ఈనాటి విద్యలు కేవలము తెలివితేటలను మాత్రమే పెంచుచున్నవి. గాని గుణమును యేమాత్రము అభివృద్ధి గావించటం లేదు. ఈనాటి విద్యార్థి యొక్క మస్తకమును పుస్తకము వలె మార్చుకోగలుగుతున్నారే గాని విద్యార్థుల యొక్క నిత్య జీవితమునందు మానవతా విలువలను యేమాత్రము పెంచుకోటం లేదు. పుస్తకమును మస్తకముగా మార్చుకోటం చేత మస్తకమును పుస్తకముగా మార్చుకోటం చేత లభించే ఫలితము యేమాత్రము లేదు. నిత్యజీవితము లోపల సత్యమార్గమును గుర్తించి తగిన ఆచరణలో పెట్టాలి.

220059103

ఈ విధమైన మానవత్వమును యేవిధముగా అభివృద్ధి గావించు కోవాలి.

పాపభీతి లేని పామరత్వము బట్టి
దైవప్రీతి లేని దాని బట్టి
మానవత్వ మడగె మానవులందున.
విశ్వశాంతి కిదియె విప్లవంబు.

కనుక యీనాటి మానవునకు పాపభీతి, దైవప్రీతి, సంఘనీతి. యీ మూడే ముఖ్యముగా హృదయానికి నిలుపుకోటానికి ప్రయత్నించాలి. ఇవి ప్రతి మానవునకు ప్రాంతీయ అభిమానమే కాక దేశీయ అభిమానమునందు కూడను, మానవ జీవితము కూడను దేశమునకే ఒక ఆదర్శవంతమైన దానిని అందిస్తున్నాయి.

నేటి విద్య తెలివితేటలనే పెంచు
కాంచెమైన గుణము పెంచబోదు
కోటి విద్యలుండి గుణము లేకున్నచో
ఫలమదేమి దానివిలువ యేమి?

కనుక యీనాటి మానవునకు ప్రధానమైనది మానవతా విలువలుఅదియె The proper study of mankind is man. Thoughts, words and action. యీమూడింటి యేకత్వము అత్యవసరము. ఈనాటి మానవుని యందు మూడు కూడను భిన్నముగా అనుభవిస్తున్నారు. ఆకార మానవుని వల్ల లోకమునకు యేమాత్రము ప్రయోజనము లేదు. ఆచార మానవులు యీనాడు అత్యవసరము. ఈనాటి వైజ్ఞానికులుగాని రాజకీయ నేత్తలుగాని అనేక విధములుగా పిల్లలకు ప్రబోధిస్తా వున్నారు. కానీ బోధనలు కాదు ప్రధానము. ఈనాడు కావలసినది ఏవరు? గోడలపైన వ్రాసే వ్రాతలు, వేదికలపై కూసే కూతలు, పేపరుకి యిచ్చే వ్రాతలు యివి కాదు జగత్తునకు కావలసినటువంటివి. నీతి నిజాయతీలతో కూడిన నేతలు కావాలి. కేవలము ఆచరణ రూపమైన ప్రబోధలు సల్పాలి. ఆచరణ రూపమైన ప్రచార ప్రబోధలే యీనాడు అవసరము.

ఈనాటి మానవ జీవితము అమిత వ్యయముతో కూడివుంటున్నది. ఈనాడు సాంకేతిక విజ్ఞాన శాస్త్రము విరివిగా పెరిగిపోయింది. దీని వలన యీనాటి సమస్యలు మనకు యేమాత్రము తీరవు. మానవుని యొక్క సమస్యలు తీరవలెనన్నా మానవుని ద్వారానే తీరవలెను. మానవుని యొక్క ప్రవర్తన ద్వారానే యీ సమస్యలు తీరిపోవాలి. మానవుడు మానవుడుగా జీవించాలి. కానీ యీనాటి మానవుడు దానవుని వలె, పశువు వలె జీవించటానికి ప్రయత్నిస్తున్నాడు. కాదు. కాదు. మానవత్వము మానవత్వముగా మనము అభివృద్ధి గావించు కోవాలి.

విద్యార్థులారా! విద్యలన్నీ కూడను కేవలము వుద్యోగనిమిత్తమై

ఆచరించేవిగా మరు భ్రమిస్తున్నారు. ఉద్యోగమునకు విద్యకు వుండిన సన్నిహిత సంబంధ బాంధవ్యము త్రుంచి వెయ్యాలి. Education should be for life not for a living. జీవితము లోపల అనేక విధములైన పశుపక్షి మృగాదులు అంతా జీవిస్తూనే వుంటున్నాయి. జీవించటము ప్రధానము కాదు. ఆకలి దప్పుల లోపల పశు పక్షి మృగాదులు జీవిస్తూనే వున్నాయి. జీవించటము కాదు ప్రధానము. జీవితములోని రహస్యాన్ని మనము తెల్పాలి. కాని యీనాడు జీవితమునకు సంబంధించిన విషయములను మాత్రమే బోధిస్తున్నారు విద్యారంగమునందు. జీవితమంటే యేమిటో ఎవ్వరు ప్రబోధించటం లేదు. మానవ జీవితము చాలా పవిత్రమైనటువంటిది. దివ్యమైనటువంటిది. జీవించతగినటువంటిది. ఇట్టి మానవత్వాన్ని మనము విస్మరించి భౌతికమైన లౌకికమైన యీ ప్రాపంచ భౌతిక సుఖముల నిమిత్తమై అనేక విధములుగా మనము ప్రాకులాడుతున్నాము. మనకు భౌతికమైన అనుకూలములు అత్యవసరమే. కాని జీవితమంతా దానికే అర్పించరాదు. ప్రపంచము లోని సమస్త వస్తువులు కూడను ఒకానొక కాలములో మార్పు చెందుతున్నవి. ప్రతి మానవుడు ఒకానొక కాలము లోపల క్షీణించి పోతున్నాడు. కాని మానవుడు మరణించినప్పటికిని మానవుని యొక్క ఆశయాలు మరణించవు. అవి చిరంజీవిగా వుంటాయి. ఈ ఆదర్శ జీవితమును మనము అనుభవింప జేయాలి. ఆశయాలను మనము అభివృద్ధి పరచుకోవాలి. అదియే అమరత్వమైనది. అదియే అమృతమైనది. ఇట్టి ఆశయాలను యీనాడు జగత్తుకు వ్యాపింప చేయాలి. ప్రాచీన కాలమునుండి మన భారతదేశము అనంతమైన ఆత్మ బోధలు సలుపుతూనే వస్తున్నది. ఆధ్యాత్మిక ఖనిజ సంపత్తికి ఆలవాలమైన భారతదేశములో యీనాడు అశాంతి, అక్రమము, అనాచారము, అసత్యము, అధర్మము అనే పైశాచిక ప్రవృత్తులు ప్రళయ తాండవము చేస్తున్నాయి. ఇట్టి సమస్యలను పరిష్కరించుకోటానికి విద్యార్థులే సరియైన సమర్థులు.

ప్రేమ స్వరూపులైన విద్యార్థులారా! మీ జీవితమును దేశమునకు అంకితము గావించుకునే భావముతో మీ హృదయమును నింపుకోవాలి. కేవలము స్వార్థము స్వార్థము. స్వార్థము సరియైనది కాదు. Fish is better than Selfish. మానవుడు కేవలము స్వార్థములోనే మునిగి జగత్తులో సంచారము చేస్తూ జగత్తులో వుండిన దుర్గుణములను, దురాచారములను, దురహంకారములను యేమాత్రము రూపుమాపు చేయలేక పోతున్నాడు. ప్రేమను పెంచుకోవాలి. విశాలమైన మనస్సు అభివృద్ధి గావించుకోవాలి.

Love lives by giving and forgiving
Self lives by getting and forgetting.

ఇంతియే కాక మన భారతీయ చరిత్రమునందు అష్టాదశ పురాణములందు వుండిన

22059105

రెండు వాక్యములు అవే Help ever, hurt never. ఈ రెండింటిని విద్యార్థులు అత్యవసరముగా పాటించాలి. ఈ రెండూ లేకపోవటం చేతనే యీనాటి మానవుని ప్రతి ఒక్క అడుగు కూడను అధర్మములో పడుతుండాది. ప్రతి పలుకులో సత్యము సడలిపోతున్నది. ప్రతి చూపులో ప్రేమ క్షీణించి పోతున్నది. ప్రతి ఆశలోపల దూరదృష్టి నశించిపోతున్నది. ప్రతి కోరిక స్వార్థ రూపాన్ని ధరిస్తున్నాది. మానవుని యందు అభ్యుదయ భావాలు అడుగంటి పోతున్నాయి. చైతన్యము చల్లబడి పోతున్నది. కులమత భేదములంతా మారణహోమము సలుపుతున్నాది. రాగద్వేషములు స్వేచ్ఛా విహారములు సలుపుతున్నాయి. నిజము చెప్పాలనుకుంటే మానవత్వము పూర్తిగా నశించి పోయింది. మనకు యీనాడు క్వాలిటీ కావాలిగాని క్వాంటిటీ కాదు. ఒక tea spoon cow milk is useful. why barrels of donkey milk? మనము సంపాదన సంపాదన. సంపాదన కాదు ప్రధానము. సంస్కారము చాలా ప్రధానము. మానవ సంస్కారమనేది యీనాడు అడుగంటి పోయింది.

మన జీవితమంతా ధనము ధనము. ఏమిటి యీ ధనము. ధనము అత్యవసరమే. కాని మితిమీరిన ధనము మతిహాని కలిగిస్తుంది. నేను అనేక పర్యాయములు చెప్తుంటాను పిల్లలకు. నిత్య జీవితమునకు అవసరమైన ధనము మనము సంపాదించుకోవాలి. నశ్రేయో నియమం వినా. నియమము లేక మనకు శ్రేయస్సు లేదు. మన body లోపల 98.4° టెంపరేచరు వుంటున్నాది. కాని 99° వచ్చిందంటే fever start అయింది. అదేవిధముగనే మన eye ball లోపల కూడను ఎంత వెలుతురో అంత మాత్రమే చూడగలదు. ఇది మితిమీరిన light ని చూచేటప్పటికి రెటినా burn అయిపోతుంది. మన blood pressure లోపల 120/80 perfect normal గా వుంటుంది. దీనికి యేమైనా కొంచెం మీరి పోయిందంటే యేదో ఒకటి heart trouble ప్రారంభమైంది. అదేవిధముగా మానవునకు ధనము కూడను అవసరమే. నిత్య జీవితమునకు పరులపైన ఆధారపడకుండా తన జీవితమును గడుపుతాడు. దీనిలో ధనము అవసరమే. కాని యీనాటి విద్యావంతులు యీ ధన నిమిత్తమై పడే పాట్లు చూస్తే చాలా ఆశ్చర్యంగా వుంటుంది. చదువు లేని పల్లె మనిషి యందైన కూడను ఒక త్యాగము వుంది గాని చదువుకున్న వాని యందు త్యాగమే లేదు. ఎక్కడ విద్యా సంస్థలు అధికంగా పెరుగుతున్నాయో, ఎక్కడ న్యాయస్థానములు అధికంగా పెరుగుతున్నాయో అక్కడనే అవిద్యలు, అన్యాయములు, అక్రమములు, అనాచారములు అధికముగా పెరిగిపోతున్నాయి. ఏ విద్యాసంస్థలు, ఏ న్యాయస్థానములు లేని కొండపల్లెలందు గాని పల్లెలయందు మానవులు అన్యోన్యంతో సహజ జీవితాన్ని గడుపుతున్నారు. ఈనాడు దేశమంతా యింత దిగజారటానికి కారణమేమిటి? విద్యార్థులందు మితి

మరిన ఆశలు పెరిగిపోతున్నాయి. Less luggage more Komfort ఈ బాధ్యతలు క్రమక్రమేణా తగ్గించుకోవాలి. ధనమనేది మన కాళ్ళకు వేసుకునే shoes వంటిది. ఆ shoes కాళ్ళకు correct గా వుంటుంటే చక్కగా నడుస్తాం. కొంచెము Loose గా వుంటే మనము నడువలేము. tight గా వుంటే కూడను మనము నడవలేము కనుక అధిక ధనము గాని తక్కువ ధనముగాని మానవునికి కొంచెము బాధను కలిగిస్తుంది. అవసరమైన ధనము మాత్రమే మనకు కావాలి. అప్పుడే మానసిక శాంతి మనకు లభ్యమవుతుంది. మనశాంతి మనయందే వుంటున్నదిగాని బయట లేదు.

ఎన్ని చదువులు చదివి యేమి ప్రయోజనము?

ఎంత చదువులు చదివి ఏమి ఫలము<br>
తన్నిసలు వ్రాత తప్పించ నెవరితరము<br>
చెడ్డ బుద్ధులు తన తల చేరెనేని<br>
ఎండ బారును బుద్ధులు బెండు బారు.

ఈనాటి చదువులు. చదువులు అనగా కేవలము ప్రపంచములో జరిగే విషయాలంతా కూడను తలలో చేర్చుకోటంకాదు. లోకాస్సమస్తా సుఖినో భవంతు. అందరిక్షేమము వుండినప్పుడే నా క్షేమముకూడను అందులో చేరుతుంది. ఈనాటి విద్యావంతులు కేవలము తనయొక్క వ్యక్తిత్వాన్ని తనయొక్క కుటుంబాన్ని మాత్రమే దృష్టియందుంచుకుంటున్నారు. సమాజము యొక్క చింతన యే మాత్రము చేయటంలేదు. సమాజమే లేకపోతే మనం ఎక్కడ వుంటాం? మన జీవితమంతా సమాజముతో కట్టుబడి వుంటున్నది. సమాజము క్షేమంగా వుంటున్నప్పుడే మనక్షేమం. కానీ ఈ సత్యాన్ని విద్యావంతులు గుర్తించటానికి ప్రయత్నించటంలేదు. మానవుని ప్రయాణము వ్యక్తి, కుటుంబము, సమాజము మూడింటి ద్వారా మనము ప్రయాణము చేయాలి. From I to We. నిరంతరము కూడను I. I. ఏమిటి ఈ I? రెండు రకములైన ఐలు వుంటున్నాయి. One letter I is one. Three letter EYE is one. Three letter eye is body. One letter I is self అనే soul. నీవు body కాదు. Body నీకొక instrument. mind నీకొక instrument. senses ఒక instrument. వీటిని సహాయముగా చేసుకొని ఈ ఏకాక్షరమైన I ని నీవు ఆధారము చేసుకోవాలి. క్రొత్త విద్యార్థులందరు ఇందులో ప్రవేశించారు. విద్యార్థులారా! తెల్లవారి మొదలు రాత్రి పరుండినంత వరకు కూడను I. I. This is my house. This is my car, my pant, my shirt. who are you? But who am I. ఈ question వేసుకునే విద్యార్థులు ఎక్కడా కనుపించటం

లేదు. My body means body is seperate from me. ఈ సత్యాన్ని మనము గుర్తించుకున్నప్పుడే నిజమైన ఆధ్యాత్మికము మనలో కొంతవరకు పెరుగుతుంది; అభివృద్ధి గాంచుతుంది.

ఈ నాటి విజ్ఞాన శాస్త్రము పెరిగి పోయినదేగాని దానికి తగినట్టుగా అజ్ఞానము కూడను చాలా పెరిగి పోయింది. ఇవి రెండు కూడను balance మారి పోతుంటాయి. కేవలము balance అని చెప్పటానికి వీలుకాదు. మానవుని జీవితమంతా knowledge పైన develop అయింది. అయితే ఆ knowledge ని ఏమి చేస్తున్నాము మనము. Knowledge ని skill చేస్తే మన balance చక్కగా వుంటుంది. Knowledge ని kill చేస్తే balance చెడిపోతుంది. ఈ నాటి విద్యార్థులందరు తమ knowledge ని kill చేస్తున్నారు. ఎట్లా చేస్తున్నారు killing

see no evil see what is good.
hear no evil hear what is good.
talk no evil talk what is good.
think no evil think what is good.
do no evil do what is good.
This is skilling

always bad look, bad thoughts, bad eyes, bad work అంతా కూడను killing. మన దృష్టి చాలా పవిత్రమైనది. చెడ్డను చూడరాదు. మన tongue.

జిహ్వే రసజ్ఞే మధురప్రియే త్వం సత్యం హితం పరమం వదామి
ఆవర్ణయేథా మధురాక్షరాణి ....

పరదూషణ అంతకంటె ప్రవేశపెట్టరాదు. ఎవరిని హాస్యపదము చేయరాదు. పరులను చిన్న పరచరాదు. పరుల దోషములను మనము ఎప్పుడు వ్యక్తపరచరాదు. కనుక నీవు చేతనైతే వుపకారము చేయి లేకపోతే వూరికే కూర్చో. వూరికే కూర్చోటం వుపకారము చేయటమే. ఇతరులకు అపకారము చేయవద్దు అదే పెద్ద వుపకారము.

విద్యార్థుల యొక్క జీవితము జీవిత భవనమునకు పునాది వంటిది. ఈ బ్రహ్మచర్యమనేది ఫౌండేషన్. గృహస్థమనేది దానిపైన కట్టిన గోడలు. వానప్రస్థమనేది రూఫ్. మన భవనమే life.

Self confidence - foundation
Self satisfaction - wall
Self sacrifice - roof.
Self realisation - life

కనుక యీనాలుగు కొండను తగిన పునాదిపైన ఆధారపడి వుంటున్నది. పునాది భద్రముగా వుండినప్పుడే మన జీవితము సుఖశాంతులను పొందుతుంది.

విద్యార్థులారా! ఈ విద్యాస్థితియందు మీ యొక్క జీవితమును చక్కగా గుర్తించి ఆదర్శవంతమైన విద్యార్థులుగా మీరు రూపొందాలి. విద్య అత్యవసరము యీనాడు. science and technology కూడా అవసరమే. సైన్సు చెడ్డది కాదు. కాని దానిని వుపయోగించుకునే విధానములో చెడు మార్గము జరుగుచున్నది. దానిని చెడుమార్గము పట్టిస్తున్నారు. చేతిలో కత్తి వుంటుండాది. ఈ కత్తితో పండ్లు కోసుకోవచ్చు కూరగాయలు కోసుకోవచ్చు. కాని ఆ కత్తితో యింకొకరి గొంతు కూడా కోయవచ్చు.. కత్తి దోషము కాదు. కత్తి పట్టిన వ్యక్తి దోషము. సైన్సు అలాంటిదే. కనుక యీనాడు సైన్సు. సైన్సు. ఆధ్యాత్మికము లేకపోతే సైన్సు గుడ్డిది. సైన్సు లేకపోతే యీ ఆధ్యాత్మికము కుంటిది. కనుకనే యీ science and spirituality రెండింటి యొక్క ఏకత్వాన్ని negative, positive మాదిరి చేర్చాలి.

ఇహమును సుఖింపహేమ తారక విద్య
పరమును సుఖింప బ్రహ్మవిద్య.

ఈ లౌకిక జగత్తులో తయం సైన్సు కొంతవరకు అవసరమే. కాని యీ సైన్సు కూడా ఎంతవరకో అంతవరకు హద్దు పెట్టుకొంటూ పోవాలి. ఈ సైన్సులోపల మైండ్, ఆత్మ యే మాత్రము వుండలేదు. కేవలము knowledge, knowledge. యిది కేవలము వట్టి జ్ఞానే. దీని వల్ల యేమి ప్రయోజనము లేదు. మైండ్ మనకు వుండాలి. మన యేవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః. మనస్సు అనేదాని వల్ల మనిషి అనే పేరు వచ్చింది. కనుక మనస్సునే దానిని నిత్యానిత్య విషయ పరిశీలన అదే discrimination power వుండాలి.

ఈనాటి ప్రపంచములో ఐదు రకములైన నాలెడ్జిలు వుంటున్నాయి. మొట్టమొదట అందరికి తెలిసిన విషయమే. ఇదే bookish knowledge. ఇది సర్వాంత్ర్యముగా వుంటున్నది. ఈ bookish knowledge superficial knowledge గా మారుతున్నది. ఈ bookish knowledge, superficial knowledge అందరియందు వుంటున్నది. కాని general knowledge zero. ఇది మూడవది. నాల్గవది discrimination knowledge. ఈ discrimination knowledge ఎట్లా చేస్తున్నారు? తనకు అనుకూల్యముగా discrimination చేస్తున్నారు. ఇది కేవలము individual discrimination. ఇది సరియైనది కాదు. Fundamental discrimination కావాలి. నీకు నాకు అందరికి సత్యమనే discrimination కావాలి. ఈ విధమైన discrimination

చేసినప్పుడే practical knowledge మనకు వస్తుంది. ఈ నాడు practical knowledge చాలా తక్కువ. కేవలము bookish knowledge ని ఆధారము చేసుకొని వాదోపవాదములు జరుగుతూ వున్నాయి. ఒకరు ఇలా ఒకరు అలా. ఇంతటి లోనే నిల్చిపోతున్నది జీవితము. ప్రతిదాని యందు మనము దిగాలి. అన్నింటిని మనము ఎదుర్కోవాలి.

Life is a challange meet it
Life is a game play it
Life is Love enjoy it
Life is dream realise it

అన్నింటిని ఎదుర్కొంటూ పోవాలి. ఈ ఎదుర్కొని పోయినప్పుడు మనకొక విధమైన తృప్తి కలుగుతుంది. అదే మన conscious satisfaction. మన conscious తృప్తికరంగా పోవాలి. కానీ యీనాటి విద్యావంతులందరు conscious ను తృప్తి చేస్తున్నారు. ఈ conscious consciousness నుంచి రావాలి. ఆ consciousness సర్వత్ర వుంటున్నది. అదే నిజమైన దైవతత్త్వము శక్తి తత్త్వము చైతన్యము. దీనిని ఎవ్వరూ మార్చలేరు. ఏ సైంటిస్టు కూడను అర్థము చేసుకోలేడు. తనను తాను అర్థము చేసుకోలేని సైంటిస్టు ఇంక దీనిని ఎట్లా అర్థము చేసుకోగలడు? పాషాణ హృదయుడని పేరుగాంచిన చర్చిల్ అలాంటి వాడు కూడను చెప్పాడు. ఈ నాటి సైంటిస్టులందరు కూడను అన్నీ తెలుసుకోటానికి ప్రయత్నం చేస్తున్నారు. కానీ తనను తాను తెలుసుకోటానికి ప్రయత్నం చేయటం లేదు. అన్నింటిని వశము చేసుకోటానికి ప్రయత్నం చేస్తున్నారు. కానీ తన senses ను తాను control చేయటానికి ప్రయత్నం చేయటం లేదు. ఇదే విషయాన్ని స్టూడెంటుగా వున్న ప్రహ్లాదుడు చెప్పాడు తన తండ్రియైన హిరణ్యకశిపునితో

లోకములన్నియు ఘడియలోన జయించినవాడవు తండ్రి
ఇంద్రియలోకము చిత్తము గెలువ నేరవు.

ఏమి ప్రయోజనము. లోకాలంతా జయిస్తూ వచ్చావు. పంచభూతములంతా హస్తగతము గావించుకుంటూ వచ్చావు. కానీ నీ చిత్తమును, నీ యింద్రియములను వశము చేసుకోలేక పోతున్నావు. ఏమిటి నీ శక్తి. కనుక యీనాటి విద్యార్థుల యందు ఇంద్రియ నిగ్రహము అత్యవసరము. యీనాటి విద్యార్థులందరు ఇంద్రియములకు వశము కావటము చేతనే జగత్తులో కేవలము violence అల్లర్లు అధికముగా పోతున్నాయి. కనుక మనము master కావాలి గాని not slaves. మనము master కావాలి. master ఎప్పుడౌతాడు? మన ఇంద్రియములను

మనం నిగ్రహించుకున్నప్పుడే master అవుతాము. ఇంద్రియములకు వశమైనవాడు slave అవుతాడు.

విద్యార్థులారా! విద్యావిధానములో అనేక విధములైన పెడమార్గములు పట్టటం చేతనే విద్యార్థుల భావములు కూడను ఈ విధమైన పెడమార్గములు పట్టాయి గాని విద్యార్థులు ఏనాడు దుర్మార్గులు కారు. పవిత్ర హృదయులు. నిస్వార్థ హృదయులు. ఇంటిలో తల్లి తండ్రులు, విద్యాసంస్థలో గురువులు మిమ్మల్ని పెడమార్గము పట్టిస్తున్నారు. తల్లి తండ్రులకు ప్రేమ వుండటం సహజమే. కాని ఆ ప్రేమ కూడను మితిమీరిన ప్రేమ వుండకూడదు. బిడ్డలు ఏ విధముగా పెరుగుతున్నారు? ఏ విధమైన behaviour లో వున్నారు అనే విధమైన దానిలో తల్లితండ్రులు చక్కగా watch చేస్తూ రావాలి. ఈ నాడు తల్లి తండ్రులకే ఆ విధమైన behaviour లేదు. ఇంక పిల్లలకు ఏమి చెప్పగలరు. too much freedom అయిపోయింది. freedom వుండాలి

The end of wisdom is freedom
The end of culture is perfection
The end of knowledge is love
The end of education is character.

ఈ విధమైన freedom వుండాలి. అంతేగాని స్వేచ్ఛగా విడిచిపెట్టి రాత్రి పన్నెండు గంటలకో ఒంటిగంటకో బిడ్డలు ఇంటికి వచ్చినా కూడను వారిని ఏమాత్రము ప్రశ్నించలేని తల్లితండ్రులు ఎంత పాడు చేసుకుంటున్నారు పిల్లలను. ఈ నాటి విద్యార్థుల లోపల manners గాని behaviour గాని discipline గాని ఏమాత్రము లేదు. ఇది పిల్లల దోషము కాదు. తల్లి తండ్రుల bad ideal. ఈ ప్రేమ ఇన్ని రకములైన పెడమార్గములను పట్టిస్తున్నది. కనుక తల్లితండ్రులు కూడను దానికి కొంత బాధ్యులుగా వుంటున్నారు. అప్పుడే పిల్లల భవిష్యత్తు చక్కని ఆదర్శవంతమైన జీవితముగా రూపొందుతుంది.

విద్యార్థులారా! మీరు విశ్వాసంతో చక్కని ఆదర్శమును ప్రపంచములో వెళ్లి అన్నిరంగములందు మీ ఆదర్శమును అభివృద్ధి గావించాలి. కేవలము డిగ్రీ నిమిత్తమై మీరు చదవనక్కరలేదు. కేవలము మన హృదయ తృప్తి కోసము చెయ్యాలి.

విద్యాడిగ్రీల కొరకను పెట్టవడి
సేవకా వృత్తికై మీరు జంకబోక
ప్రాకృత సేవలను మీరు సల్పవలయు

దేశసేవ చెయ్యాలిగాని ఏ ఇంజనీరింగో, ఏ మెడిసినో, ఏ విధమైనా సైన్సు పాసైన తక్షణమే ఏ ఇరాన్‌కో, ఏ అమెరికాకో, జర్మనీ, జపాన్ ఎక్కడికో బయలు దేరి పోవటం ఇది చాలా దేశ ద్రోహం. పుట్టి పెరిగి మిమ్మల్ని అభివృద్ధిగావించిన భారతదేశమునకు సేవ చెయ్యాలి. ఏ దేశమువారు ఆ దేశమునకు సేవ చెయ్యాలి. కన్న తల్లిని వదలి ఎవరినో మన తల్లియని ఆశించటము యేమాత్రమైనా సరియైన ఆధారమా? జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి. మన జన్మభూమి, మన మాతృదేశమునకు సరియైన ఆదర్శము నందించాలి. ఈ చదువుకున్న పిల్లలందరు విదేశములకు పోతుంటే భారతదేశము యొక్క పరిస్థితి యేమిటి? అక్కడికి పోయి మీరు లక్షలు సంపాయించేకంటే ఇక్కడ మీరు వందలు సంపాదించండి అదే శాంతి. అదే మీయొక్క morality. అదే

money comes and grows
morality comes and grows.

ఇది మీరు పెంచుకోవాలి.

విద్యార్థులారా! జాతీయతా గుణములు మీరు పెంచుకోవాలి. మన దేశాభిమానమే మనకు లేకపోతే దేహాభిమానము ఎక్కువ వస్తుంది. దేహము, దేశము రెండు బింబ ప్రతిబింబములు. మనము ఏ దేశమునకు పోయి బిక్షమెత్తనక్కర లేదు. ఎన్న భారత చిన్న భారత అనిండి. భారత దేశ సాంప్రదాయము భారతదేశములో లేనిది ఇంక యే దేశములో కూడా లేదు. కేవలము దేశాభిమానము దురభిమానము కాదు. ఉన్న సత్యమది. ప్రాచీన కాలము నుండి అన్ని విద్యలు అభివృద్ధిగావించినట్టిది మన భారతదేశము. కాని ఏనుగెట్టి తన బలము ఎరుగలేదో అట్టి స్థైనారం మన భారతీయులు నేడు. తన శక్తిని తాను గుర్తించుకొనలేక చిన్న మావటీవాడు చిన్న అంకుశము చూపిస్తే అణగి పోతున్నాది. ఆ విధముగనే విదేశముల attraction కు మనము బానిసలై పోయి మన నిజమైన శక్తిని మనము కోల్పోతున్నాము. ఈ attraction మనకు అక్కరలేదు. కేవలము యే విధమైన information మనకు అక్కరలేదు. మనకు మనకు transformation కావాలి. మన హృదయాలను మనం మార్చుకోవాలి. అదే ఆధ్యాత్మికమునకు లౌకికమునకు వుండిన వ్యత్యాసము. [illegible] అనేది కేవలము బాహ్యదృష్టి out look ఆధ్యాత్మికము అంతర్దృష్టి. [illegible]. బయటి దృష్టి యేమి ప్రయోజనము. ఇది కేవలము ప్రాకృత సంబంధమైనది. శబ్ద రూప రస గంధాదులతో కూడినది. అంతర్దృష్టిని పెంచుకోవాలి. కనుక నిరంతరము మనము think చెయ్యాలి. Is it right or wrong? మనబంధమునకు మోక్షమునకు, liberation కు అన్నింటికీ మన మనస్సే కారణము.

విద్యార్థులారా! మీ హృదయమే ఒక పెద్ద lock. ఇది ఏ key తో తెరవటానికి వీలులేదు. అది చాలా భద్రమైనది. మన mind దాని key. ఈ mind అనే key ని హృదయమనే lock లో పెట్టి right side turn చేయి open. left side turn చేయి lock. అదే విధముగానే మనము ప్రపంచము వైపుకు turn చేస్తే attachment బంధన. ఇది ఈశ్వరుని వైపు turn చేస్తే ఇది detachment. కనుక attachment, detachment కు మన turning difference. same lock, same key. మనము out look లో పోతున్నాము కాబట్టి అంతా bondage బంధనలో పడిపోతున్నాము. అంతర్దృష్టిని మనము develop చేసుకోవాలి. ఇదే నిజమైన చదువు. ఈ చదువుతో పాటు లౌకిక చదువు కూడను మనకు అవసరము. ఈ చదువులు చదవకూడదని చెప్పటం లేదు. ఏది చేసినప్పటికిని శ్రద్ధతో చెయ్యాలి. The secret of happiness is not in doing what one likes but in liking what one has to do. మనము ప్రేమతో చెయ్యాలి ప్రతి పని. నాకిష్టమైన పని మాత్రం ప్రేమతో చేస్తున్నానంటే ఇది సరియైన పని కాదు. ఏది చేసినా ప్రేమతో శ్రద్ధగా చేయి. ఏ పని చేసినా ఒక సాధన క్రింద, ఒక విధమైన అర్పితము క్రింద చేయి. work will be transformed into worship. కనుక దేశమునకు సేవ చేస్తున్నాము. మన దేశమును ఒక విధమైన ఉన్నత స్థాయికి అభివృద్ధి గావించటానికి ఆదర్శం చూపిస్తున్నాము.

విద్యార్థులారా! మీరు పుట్టినందుకు, విద్యనభ్యసించినందుకు భారతదేశములో జీవించినందుకు తల్లితండ్రులకు సత్కీర్తి తెప్పించాలి. విద్యార్థులారా! మన భారతీయ సంస్కృతి యందు మాతృదేవో భవ, పితృదేవో భవ ఆచార్య దేవో భవ, అతిథి దేవో భవ అని ప్రధానమైన సాంప్రదాయములుంటున్నాయి. నీవు ఎంత గొప్పవాడైనప్పటికిని, నీవు ప్రైమినిస్టరుగా మారినప్పటికిని నీ తల్లికి నీవు కుమారుడే. కనుక మొట్టమొదట తల్లిని నీవు గౌరవించాలి. తండ్రిని గౌరవించాలి. కాని ఈ తల్లితండ్రులనే గౌరవించలేని వ్యక్తి ఇంక లోకము ఏమాత్రము వానిని గౌరవించదు. విద్యార్థులారా! ఎవరికి వారు మౌనంగా కూర్చొని విచారణ చెయ్యాలి. నీ blood, నీ food, నీ head, నీ దుడ్డు parents gift. First parents కి gratitude ఇవ్వాలి. ఈనాటి అనేక మంది విద్యార్థులు parents gratitude ఇవ్వటం లేదు. bad parents కూడను దాన్ని అంగీకరించటం లేదు. తల్లితండ్రులను చూస్తే కేవలము ఒక విధమైన friends మాదిరి పోతున్నారు. ఇలాంటి దానిని తల్లితండ్రులు కూడను అంగీకరించకూడదు. కారణము ఏమంటే భవిష్యత్తులో

ఆ పిల్లవాని జీవితము పాడు చేస్తున్నారు తల్లితండ్రులు. మీకందరికి తెలుసు. ఎక్కువ కాలము తీసుకుంటున్నాను.

ప్రేమచంద్ మహాకవి. అతని storyలో పల చక్కని ఆదర్శము వుంటున్నది. అతనికి యిరువురు కుమారులు వుంటున్నారు. వారు అలహాబాద్‌లో చదువుతూవుండేవారు. ఈ ప్రేమచంద్ భార్యతో ట్రైనిలో పోతున్నారు. ఆ పోతూపోతూ పిల్లలకు జాబు వ్రాసారు. మీరు స్టేషనుకు వచ్చి మమ్ముల్ని చూడవలసిందని. చిన్నకుమారుడు, పెద్దకుమారుడు స్టేషనుకు వచ్చారు. పెద్దకుమారుడు వచ్చాడు. అమ్మా నమస్కారము, నాయనా నమస్కారము అన్నాడు. ఈ రెండవ కొడుకు ఏమి చేశాడు రెండు చేతులు జేబులో పెట్టుకొని How are you mummy, How are you daddy. అన్నాడు. నమస్కారంగాని గౌరవముగాని యీయలేదు. తక్షణమే ప్రేమచంద్ మనస్సు చాలా shock వచ్చినట్లైంది. ఏదో ఎట్లా చదువుతున్నారని క్షేమసమాచారము విచారించాడు. train కదిలింది. పెద్దకుమారుడు ట్రైను కదలి పోయేంతవరకు నమస్కారము చేస్తూ నిల్చుకున్నాడు. ఈ చిన్న కుమారుడు టాటా టాటా అంటున్నాడు. సరే ట్రైను కదలి పోయింది. పిల్లలు వెళ్లిపోయారు. ప్రేమచంద్‌కు చాలా అశాంతి అయిపోయింది. చాలా restless గా వుంటున్నాడు. bathroomకి పోయాడు తిరిగి వచ్చాడు. తిరిగి పోయాడు. చాలా అశాంతిగా వుంటున్నాడు. భార్య అడిగింది ఏమిటండీ! మీరు యింత అశాంతిగా వుంటున్నారని. ప్రేమ్‌చంద్ చెప్పాడు. చూస్తివా చిన్నవాడు మనకు నమస్కారము చేయలేదు. చిన్నవాడు మనకు respect యివ్వలేదు అన్నాడు. ఆమె చెప్పింది. ఏదో చిన్నవాడు తెలియదులెండి. దానికి మీరు ఎందుకింత యోచన చేస్తారంది. మరి bed విప్పాడు. పండుకున్నాడు. చూస్తివా మన చిన్నవాడు మనకు నమస్కారము చేయలేదన్నాడు. ఈ విధముగా అనేక పర్యాయములు ప్రేమ్‌చంద్ చెబుతూవచ్చాడు. భార్య ఎందుకండి నమస్కారం చేయకపోవటం వలన మనకు వచ్చిన నష్టం యేమిటి? మీరింత బాధపడకూడదు. అనింది. నా నిమిత్తము కాదు నేను బాధపడుతూవుండేది. వాని భవిష్యత్తు పాడై పోతున్నది అన్నాడు. ప్రేమ్‌చంద్. ఈనాడు ఏ విద్యార్థి తల్లితండ్రులకు గౌరవమిస్తాడో ఆ విద్యార్థి భవిష్యత్తులో చక్కని ఆదర్శము అనుభవిస్తాడు. అదే స్థితికి వచ్చింది. పెద్ద కుమారుడు Bar at Law pass చేసుకొని చక్కగా అలహాబాద్ హైకోర్టుకు జడ్జిగా అయిపోయాడు వచ్చిన వారందరు ఆ పెద్దకుమారునికి నమస్కారం చేస్తున్నారు. ఈ చిన్న కొడుకు అదే అలహాబాద్ లో క్లర్కు పని చేస్తున్నాడు. వాడు వచ్చిన వారందరికి నమస్కారం చేస్తున్నాడు. చూశారా! తల్లితండ్రులకు గౌరవము యిచ్చిన విద్యార్థి అందరి నమస్కారములు అందుకుంటున్నాడు. తల్లితండ్రులకు respect యివ్వనటువంటి కుమారుడు

220059114

అందరికీ నమస్కారములు ఉపస్తున్నాడు. ఇదే చరిత్రలో మనకు చెరగని మాయని మచ్చ. కనుక మీరు ఎన్ని చదువులు చదివినప్పటికి, ఎంత ఉన్నత పదవిని ఏలినప్పటికి మొట్టమొదట తల్లితండ్రులకు గౌరవమివ్వండి. తల్లితండ్రులు ప్రేమ చేత మీకు ఎంతో స్వాతంత్ర్యము ఇవ్వవచ్చు. ఇచ్చినా కూడను ఆస్వాతంత్ర్యమును ఉల్లంఘించక వారిని గౌరవించటానికి ప్రయత్నించాలి. వారిస్థాయినుండి వారు మీకు ఆవిధమైన స్వాతంత్ర్యము ఇచ్చారు గానీ నీస్థాయినుంచి నీవు వారిని గౌరవించాలి.. ఈ పదహైదు దినముల లోపల మానవుడు నిత్య జీవితములో ఏ ఏ విషయాన్ని ఏ ఏ సమయమందు ఏ ఏ సందర్భము లోపల ఏ విధముగా మనము జీవించాలి అనే సత్యమును మనము గుర్తించి మనస్సుంచు జీవితము లోపల తగిన ఆదర్శము నందించాలని ఆశిస్తూ ఆశీర్వదిస్తూ నా ప్రసంగాన్ని విరమిస్తున్నాను